జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 18 అక్టోబర్ 2025 పేజీలు : 14




2 లో..

## అనంతగిరి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## 72 గంటల్లో ధాన్యం అమ్మిన
# డబ్బులు జమ

- రైతులు సన్నధాన్యాన్ని పండించాలి
- రాష్ట్రంలో అత్యధిక ధాన్యం పండించే జిల్లాలలో నల్గొండ 2 వది
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2లో



# నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సాగర్ పర్యటన

- ఏర్పాట్ల ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- గవర్నర్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారి
- సాగర్ ప్రధాన పర్యాటక ప్రాంతాల వద్ద ఏర్పాట్లు
- నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నాగార్జునకొండ
- లాంచి ప్రయాణం పర్యటించనున్న గవర్నర్

**నాగార్జునసాగర్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)** ఈనెల 18 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ నాగార్జునసాగర్ పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ నాగార్జునసాగర్ పర్యటన నేపథ్యంలో ఆమె సాగర్ బిసి గురుకుల పాఠశాల కళాశాల ఆవరణలో హెలి ప్యాడ్ ల్యాండ్ అయ్యే స్థలాన్ని పరిశీలించారు, అనంతరం నాగార్జునకొండ...మిగతా 2లో



# రైతులు వర్షాలకు జాగ్రత్తగా ఉండాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలి
- - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

2 లో..



## మెరుగైన వైద్య సేవలు
# అందించాలి

11 లో..



# అనంతగిరి పోలీస్ స్టేషన్ అకస్మిక తనిఖీ

**– జిల్లా ఎస్పి కె. నరసింహ**



**అనంతగిరి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**

అనంతగిరి మండల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఎస్పీ నర్సింహ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ డైరీ ని తనిఖీ చేసి ఆనందం వ్యక్తం చేశారు.మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు,పిర్యాదుల తీరుతెన్నులు,కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు.గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, పెండింగ్ కేసు ఫైల్స్,కోర్టు డ్యూటీ విధులను,రిసెప్షన్ విధులు, బ్లూ కోట్ విధులు,పెట్రో కార్ విధులు,కేసుల అంతర్జాల నమోదు,సిసి టిఎన్ఎస్ సిస్టం,సి సి కెమెరాల పని తీరు, సెక్షన్ విధులు, ఎస్ హెచ్ ఓ విధులు,పోలీసు పని విభాగాలు,అమలౌతున్న పని విభాగాలను పరిశీలించారు.అనంతరం శాంతినగర్ గ్రామానికి వెళ్లే రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషను పరిశీలించారు.పనులు త్వరగా పూర్తిచేసేలా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని స్థానిక ఎస్సై నవీన్ కుమార్ కు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులు, ఫంక్షనల్ వర్టికల్ విభాగాలను సమర్థవంతంగా నిర్వర్తించడం వల్ల పోలీస్ సేవలు వేగంగా ప్రజలకు అందుతాయి అన్నారు.ఫిర్యాదులపై వేగంగా స్పందించి ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఆయన వెంట ఎస్సై నవీన్ కుమార్ , ఏఎస్ఐ లింగారెడ్డి, రైటర్స్ నరేష్,వీరబాబు,సిబ్బంది ఉన్నారు.

# రైతులు వర్షాలకు జాగ్రత్తగా ఉండాలి

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**

రైతులు వర్షాలకు జాగ్రత్తగా ఉండాలని, గతంలో ఎన్నడు లేని విదంగా అధికారులతో రివ్యూ మీటింగ్ లు పెట్టి వడ్ల కోనుగోల్లు వేగవంతం చేయడంలో ప్రభుత్వం ముందుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ సెంటర్, ఐకెపి సెంటర్ గౌస్కొండ, మెహ్మా రెవణపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్ముకొవాలని దళారులకు అమ్ముకొని మోసపోవద్దు అన్నారు. అలాగే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే దాన్యం తేమ శాతం 17శాతం లోపు ఉండే విధంగా తాలు,మట్టి,పెల్లా లేకుండా శుభ్రంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తద్వారా ప్రభుత్వమిచ్చే మద్దతు ధర గ్రేడ్ “ ఏ “ 2389 రూపాయలు సాధారణ 2369 రూపాయలు మరియు సన్న వరి ధాన్యానికి 500 రూపాలు బోనస్ అందిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియెగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏఎంసీ చైర్మన్ రేఖ బాబురావు, డిస్టిక్ మేనేజర్ హరికృష్ణ డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ రాజారాణి, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీధర్, ఏడిఏ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కాందడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, వ్యవసాయ అధికారి శైలజ, సివిల్ సప్లై డిటి బాలమణి, ఏపీఎం తౌరియా నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు తడక వెంకటేశ్వర్లు, కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, కొట్టం కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది పాల్గొన్నారు.

# 72 గంటల్లో ధాన్యం అమ్మిన డబ్బులు జమ

## రైతులు సన్నధాన్యాన్ని పండించాలి

## రాష్ట్రంలో అత్యధిక ధాన్యం పండించే జిల్లాలలో నల్గొండ 2 వది

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ అక్టోబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో ధాన్యం డబ్బులను 72 గంటలు జమ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, కంకణాలపల్లి,



అంతాయ గూడెం, మామిడాలపల్లి గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేగాక కంకణాలపల్లి లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తిప్పర్తి మండల కేంద్రంలో దాన్యాన్ని తరలించే లారీలను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో సంతోషాన్ని చూడడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అందుకే ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు చెల్లించేందుకుగాను 25వేల కోట్ల రూపాయలను క్యాబినెట్ కేటాయించినట్లు వెల్లడించారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బుల కోసం నిరీక్షించాల్సిన అవసరం లేదని, 72 గంటల్లో వారి ఖాతాలలో జమ చేస్తామని, ఒకవేళ డబ్బులు జమ కాకుంటే తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా అత్యధికంగా ధాన్యం పండించే రెండవ జిల్లాగా నిలిచిందని, అయితే రైతులు సన్న ధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, ఈ దిశగా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ధనవంతుల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పెదలందరికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నదని, అందువల్ల సన్నబియాని ఎక్కువగా పండించాలన్నారు. నిజామాబాద్ జిల్లాలో 75% సన్న బియ్యం పండిస్తున్నారని, అందువల్ల నల్గొండ జిల్లాలో సైతం సన్నబియ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, ఇందులో భాగంగా ఆర్ అండ్ బి శాఖ ద్వారా 6600 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టామని, 4500 కోట్ల రూపాయలకు ఇటీవలే క్యాబినెట్ అనుమతి తీసుకున్నామని త్వరలోనే టెండర్లు పిలిచి జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్లు, గ్రామాల నుండి మండలాలకు సింగిల్ రహదారి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఇందుకు క్యాబినేట్ కూడ అనుమతించడం జరిగిందని ఆయన వెల్లడించారు. రహదారి, రవాణా సౌకర్యం బాగున్నప్పుడే రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెట్ కు తీసుకు వెళ్ళేందుకు వీలు కలుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు 7 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని, 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలో దాన్యం లారీలకు జండా ఊపి ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం మిల్లులు తరలించడం, ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఇందుకుగాను ట్రాన్స్పోర్ట్ యజమానులు, లారీల యజమానులు సహకరించాలని, నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు లారీల ద్వారా తరలించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి ఎస్ ఓ వెంకటేష్, పౌర సరఫరాల డి ఎం గోపికృష్ణ, డి సి ఓ పత్యానాయక్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, పాశం రాంరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సాగర్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మ్యూజియం పర్యటన దృష్ట్యా లాంచ్ స్టేషన్ వద్ద బోటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు,అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలి, పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,అదనపు ఎస్ పి రమేష్, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్,పట్టణ ఎస్ఐ ముత్తయ్య,సాగర్ లాంచి మేనేజర్,హరి,పర్యటక శాఖ అధికారులు,రెవెన్యూ,పోలీస్,ఫైర్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.



# బీసీ బంద్ విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి**



**అనంతగిరి, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరసిస్తూ బీసీ సంఘాలు ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలూ సహకరించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా కోరారు రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ,కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు,మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు కూడా బంద్‌లో పాల్గొననున్నట్లు చెప్పారు.జాతీయ స్థాయిలో ఓబీసీ సంక్షేమ శాఖ ఉండాలని కోరిన ఏకైక తొలి నాయకుడు కేసీఆర్ అని అన్నారు.బీసీ రిజర్వేషన్లపైన తమ పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా కేటీఆర్ చెప్పారని తెలిపారు.గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించిందని చెప్పారు.కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదని విమర్శించారు.ఈ బంద్ కు మండలంలోని విద్యాసంస్థలు,వ్యాపారవేత్తలు, ఉద్యోగులు,యువకులు,విద్యార్థులు సహకరించాలని కోరారు.42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటాలు ఆగవని,తెలంగాణలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ బందులో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## వ్యాపార రంగాలలో యువత ముందుండాలి

## టిపిసిసి డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

**కోదాడ టౌన్, అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి):**

యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెంది వ్యాపార రంగాలలో యువత ముందుండాలని టిపిసిసి డెలిగేట్ బార్, అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన యువకుడు జూకూరి నాగసాయివర్మ ఆధ్వర్యంలో మన చద్దన్నం అల్పాహార సెంటర్ ను స్థానిక నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసినాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు పాల్గొని అల్పాహార సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తను ఎన్నుకున్న రంగాల్లో మంచి క్వాలిటీతో ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించి తను ఎన్నుకున్న మార్గాన్ని కష్ట నష్టాలు ఎదుర్కొంటూ ముందుకు సాగినప్పుడే ఆ రంగంలో





సఫలీకృతం అవుతారని అన్నారు. మంచి ఆలోచనతో పాత కాలాన్ని గుర్తుకు వచ్చేలా అల్పాహార సెంటర్ ని ఏర్పాటు చేసిన నాగసాయి వర్మను అభినందించారు. వ్యాపారరంగంలో దినదినం అభివృద్ధి చెంది ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోప్రైటర్ జూకూరి నాగసాయివర్మ, షేక్ హర్షద్, కెవి రత్నం, రాజేష్, ప్రశాంత్, వీరు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆశ కార్యకర్త ఆకస్మిక మృతి

**మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న మచ్చ అరుణ జ్యోతి(45) గుండెపోటుకు గురై శుక్రవారంతెల్లవారుజామున మృతి చెందింది. గురువారం విధులు ముగించుకొని ఇంటికి వచ్చింది.తెల్లవారుజాము లో చాతిలో నొప్పి వస్తుందంటూ భర్త సైదులు కు చెప్పి ఇంట్లోకుప్ప కూలి పడిపోయి ఆకస్మాత్తుగా మృతి చెందింది. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబాన్ని ఆదుకోవాలి – మల్లు గౌతమ్ రెడ్డి :– గ్రామంలో ఆశా కార్యకర్తగా అంకిత భావంతో పనిచేస్తూ అకాల మరణం పొందిన అరుణ జ్యోతి పార్థివా దేహాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బ్రహ్మచారి, సహచర ఆశా కార్యకర్తలు సందర్శించి నివాళులు ఘటించారు. ఆశా కార్యకర్తల కోసం ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పలుమార్లు కోరినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారన్నారు.పేదరికంలో ఉన్న ఆశా కార్యకర్త కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు-

## సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

## బీసీ రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో చేర్చాలి

**అడ్డగూడూరు అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి )-.**

ఈ రోజు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా అరెస్ట్ చేసి అడ్డగుడూర్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది ఈ సందర్భంగా సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ బీసీ బిల్లును రాజ్యాంగంలోని 9 వ షెడ్యూలో చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసమే రాష్ట్ర



ప్రభుత్వం కుల గణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోధించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించి అరునెలలు గడచిన అమోదించకుండా బీసీ రిజర్వేషన్ బిల్లును బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించ్చారు. బీసీ బిల్లును రాజ్యాంగంలోని 9 వ షెడ్యూలో చేర్చితే ఏ సమస్య ఉండదని తాను కూడ బీసీనే అని చెప్పుకునే ప్రధాన మంత్రి మోడీ, బీసీ బిల్లును ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు 42 శాతం రిజర్వేషన్ అమలుకు రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ మంత్రులు ఎంపీలు లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడ కేంద్రం పై వత్తిడి తేవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నాం.. రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా

**కోదాడ టౌన్, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):**

ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి నిరంతరం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక యూనియన్ 1104 అని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర రథసారథి రాష్ట్ర కార్యదర్శి జి సాయిబాబా అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం జిల్లా యూనియన్ నాయకులు నాదెళ్ళ బాలకృష్ణ అధ్యక్షతన శుక్రవారం పట్టణంలో నాదేళ్ల సత్య అనంతలక్ష్మి నివాస గృహములో నిర్వహించారు. ముందుగా కోదాడ పట్టణంలో



ఎలక్ట్రిసిటీ కార్మికులు నాయకులు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి సాయిబాబా పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ముందుండి అనేక ఉద్యమాలు నిర్వహించి పరిష్కరించి విజయం సాధించినట్లు తెలిపారు అలాగే 1104 యూనియన్ నాయకులు కే వేణు, జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న , డిఈఈ వెంకటకృష్ణ ,నాదెళ్ళ బాలకృష్ణ ,యాదగిరి నాయుడు, జి నర్సింహారెడ్డి, వీరేపల్లి మధుసూదన్ రావు ,యూనియన్ దయాకర్ రెడ్డి వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.. డిఎం శ్రీనివాస్





కోదాడ టౌన్,అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):

సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో 108 సిబ్బంది ఆధ్వర్యంలో గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సీపీఆర్) సందర్భంగా ఆర్టీసీ డిపోలో 108 సిబ్బంది 108 పిఎం సలీం, సూపర్వైజర్ శివరాం ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వంద మరణాల్లో పది మరణాలు ఆకస్మికంగా గుండె పోటుతో మరణిస్తున్నారని ఎవరైనా గుండె సమస్య తో మరణించినట్లయితే గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సీపీఆర్) ద్వారా బ్రతికించవచ్చునని తెలిపారు. ఎక్కువగా ఆహార అలవాట్లు, వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం వలన గుండె పోటు వస్తుంది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ,108 ఈఎంటి నాగేశ్వరరావు, పైలెట్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల బంద్ కు ఎమ్మార్పీఎస్ తెలంగాణ సంపూర్ణ మద్దతు

### దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ

కోదాడ టౌన్,అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):



బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలుకై బీసీ ఐకాస ఆధ్వర్యంలో రేపు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బంద్ కు ఎమ్మార్పీఎస్ తెలంగాణ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ వెల్లడించారు. శుక్రవారం కోదాడలో ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశాల మేరకు రేపు జరగబోయే బంద్ లో మాదిగలు, మాదిగ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సి.జె.ఐ గవాయ్ పై దాడి చేసిన నిందితుని శిక్షించాలంటూ దళిత సంఘాల నిరసన

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై దాడి చేసిన నిందితుడు రాకేష్ కిషోర్ పై కఠిన చర్యలు చేపట్టాలంటూ శుక్రవారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ఎదుట దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చేపట్టిన ఈ కార్యక్రమం లో జాతీయ కోర్ కమిటీ



సభ్యుడు దైదసత్యం, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల రమేష్ లు మాట్లాడుతూ అనాగరికంగా చేసిన ఈ దాడి ప్రజాస్వామ్యక స్ఫూర్తి, రాజ్యాంగంపై జరిగిన దాడిగానే పరిగణిస్తున్నామన్నారు. దళితుడైన



బిఆర్ గవాయ్ సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కావటం జీర్ణించుకోలేని కొన్ని ఆధిపత్య శక్తులు దాడికి పాల్పడటం శోచనీయమన్నారు. ఈ సంఘటనపై ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జితో దర్యాప్తు జరిపించాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని తహసిల్దార్ సురేష్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు పెరుమాళ్ళ కుమారి, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకుడు అహ్మద్ ఖాన్, దళిత మోర్చ నాయకుడు తరంగి శ్యామ్, మాజీ కౌన్సిలర్ ధైద వెంకన్న, పి సురేందర్, నూకపంగ మోహన్, మంద శివ, చిలుముల కొండలు, అవి రెండ్ల సందీప్, ఉబ్బుపల్లి రాజ్ కుమార్, అఖిల పాల్గొన్నారు.

# కరాటే లో బంగారు పతకాలు సాధించిన ఎస్ ఆర్ డి జి విద్యార్థులు



మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):

పట్టణంలోని ఎస్ ఆర్ డిజి స్కూల్ కు చెందిన విద్యార్థులు షేక్ పంజ్రా, షేక్ హాజీబాబా లు కరాటే లో అత్యుత్తమ ప్రతిభ చూపి గోల్డ్ మెడల్ సాధించారు. శుక్రవారం వారిని పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఇటీవల హైదరాబాద్ లోని శంకర్ పల్లి లో జరిగిన మొదటి సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో రెండు విభాగాలలో విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. కోచ్ మధు, విద్యార్థులను పాఠశాల జోనల్ ఇంచార్జ్ స్నేహలత, ప్రిన్సిపాల్ జానీ లు అభినందించారు ముందు ముందు మరిన్ని పతకాలు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# క్షయ రహిత సమాజం కోసం పాటు పడాలి. .డా, వి. నరేష్

గరిడేపల్లి,అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):

క్షయ రహిత సమాజం కోసం పాటు పడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా,వి.నరేష్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊపిరితిత్తుల ద్వారా వచ్చే క్షయ వ్యాధి వెంట్రుకలు,గోళ్లు తప్ప శరీరంలోని ఏ భాగానికైనా సోకవచ్చని పేర్కొన్నారు.ఈ విషయంపై అవగాహన ఉండాలని సూచించారు.వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోందని తెలిపారు.అలాగే పోషకాహారం కోసం ప్రతినెలా రూ.500 డీబీటీ ద్వారా చెల్లిస్తారన్నారు. వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు సమీపంలోని వ్యక్తులకు కూడా సోకే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరం,రెండు వారాల నుంచి దగ్గు,తెమడ లో రక్తం పడటం,బరువు తగ్గి,ఆకలి మందగించడం వంటి లక్షణాలున్నవారు తప్పనిసరిగా తేమడ పరీక్ష చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్ అంజయ్య గౌడ్,సెక్రటరీ,ఏఎన్ఎం కవిత ఆశా కార్యకర్తలు కోటేశ్వరి,ఉమా సైదమ్మ,అంజమ్మ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## అయ్యప్ప సన్నిధిలో అన్న వితరణ

అనంతగిరి ,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)బీ

తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పిపదకొండవ రోజు సుమారుగా 530 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించినారు. ఈనాటి అన్నప్రసాద వితరణ దాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు అక్కినేపల్లి రవి దంపతులు వ్యవహరించినారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి, పందిరి వీరయ్య,గాదం లింగయ్య,యరసాని మన్మధ కుమార్,పి. నరసింహారావు, ఐ.వెంకటేశ్వర్లు, సంగబోయిన ఉపేందర్,అల్లెబోయిన కోటయ్య, గాదం శ్రీను,పాలిక కుమార్ తదితర స్వాములు, భక్తులు పాల్గొన్నారు%శ్రీ



# సీజేఐ గవాయ్ పై దాడిని నిరసిస్తూ నాంపల్లి లో ధర్నా

### సీజేఐపై జరిగిన దాడి దళితుల ఆత్మగౌరవానికి కళంకం

### భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### దాడికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలని ఎమ్మార్వో కార్యాలయంలో వినతి

నాంపల్లి, అక్టోబర్,17(ప్రజా జ్యోతి):భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై కాలు బూటు విసిరి దాడికి పాల్పడ్డ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం నాంపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం సమర్పించి, ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దేశభద్రతకు, న్యాయవ్యవస్థకు ఆటంకమని అన్నారు. భారత న్యాయస్థానాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా తెలిపారు. సీజేఐ గవాయ్ పై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడిందన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈ దేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు. ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు వేయాలన్నారు.నిందితుని అరెస్ట్ చేసేంత వరకు, దళితులకు




రక్షణ కల్పించేంత వరకు ఈ పోరాటం ఆగదన్నారు. అదేవిధంగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామన్నారు.ఈ కార్యక్రమంలో భూషిపాక ఏడుకొండలు, నరేష్, జోగు యాదయ్య, నారపాక విజయ్, ఆకశివ బుష్పాక యాదయ్య, భూషిపాక లక్ష్మయ్య, లక్ష్మయ్య అంబేద్కర్, గాదేపాక సురేందర్, యాదగిరి, జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీ వ్యాపారస్తుల పట్ల ప్రజలు జాగ్రత్తా ఉండాలి:దేవరకొండ ఏ ఎస్‌పి మౌనిక ఐపీఎస్.





మల్లేపల్లి,అక్టోబర్ 17,(ప్రజాజ్యోతి):

అధిక వడ్డీ పేరుతో ఆశ చూపి దాదాపు కోట్ల మేర అమాయక ప్రజల వద్ద నుండి వసూలు చేసి మోసం చేసిన రామవత్ బాలాజి నాయక్ ఏజెంట్లను నల్గొండ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వివరాలకు వెళితే గత కొద్ది రాజుల క్రితం అధిక వడ్డీ ఆశచూపి కొని కోట్ల రూపాయలను అమాయక ప్రజల వద్దనుండి ఏజెంట్లను ఎరుపర్చుకొని వారి ద్వారా డబ్బులు వసూలు చేసిన కేసు లో పలుగు తండా వద్దిపట్ల గ్రామానికి




చెందిన రామవత్ బాలాజీ నాయక్ ను అరెస్టు చేయడం జరిగినది.ఇట్టి కేసు ఇన్వెస్టిగేషన్ లో భాగంగా శుక్రవారం కొందరి నిధుతుల గురించి వెతుకుతుండగా క్రింద చూపబడిన నేరస్తులను అరెస్టు చేయడం జగినది. అరెస్టు చేసిన బాధితులను ఇన్వెస్టిగేషన్ చేయగా వారు ఈ విధంగా తెలిపారు బాలాజి మరియు అతని ఏజెంట్లు ఆర్ బి ఎన్ సాఫ్ట్వేర్ కంపెనీ వుందని చెప్పి మనం జనాల దగ్గర అధిక వడ్డీ ఆశ చూపి ఆకర్షితమైన మాటలు చెప్పి అదేవిధంగా ఖరీదైన కారులో తిరగడం వలన ఎక్కువ మొత్తంలో జనాలు మాకు ఆకర్షితులై వాళ్లలాగే మనం కూడా విలాసవంతమైన జీవితాలు గడపవచ్చని మాయమాటలు చెప్పి వారిని మా వైపు ఆకర్షించే విధంగా పెద్ద పెద్ద కార్లు ఇళ్ల స్థలాలు ఇల్లు బంగారం మరి ఖరీదైన ఫోన్లు అందరికీ తెలిసే విధంగా చూపించడం జరిగింది. దీనికి కొందరు ఆకర్షితులై మొదట మా దగ్గర అధిక వడ్డీకి డబ్బులు ఇవ్వడం జరిగింది వారికి ప్రతినెల వడ్డీ రూపంలో ఇవ్వడం వల్ల వారు మరికొందరికి చెప్పడం ఆ విధంగా అధిక మొత్తంలో డబ్బులను వసూలు చేసి ఆ డబ్బులతో పారిపోవాలని అందరూ నిశ్చయించుకున్నారు అందులో భాగంగానే బాలాజీ దగ్గర పనిచేసే ఏజెంట్లు అధిక వడ్డీ ఆశ చూపి డబ్బులు వసూలు చేసినారు.

# పట్టించుకునే నాధుడు కరువు కథనానికి స్పందన


ప్రజాజ్యోతి

పంటలు ఎండుతున్న పట్టించుకునే నాధుడు కరువు

నెల రోజులుగా లిఫ్ట్ నీళ్లు రాక ఎండిపోతున్న పంటలు

కాలిపోయిన లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్, రిపేరు కాని మోటార్లు



లిఫ్ట్ ఎత్తిపోతల పథకం ట్రాన్స్ఫార్మర్ మరియు మోటర్లు మరమ్మతులు పూర్తి చేసి లిఫ్ట్ పరిధిలోని పంట పొలాలకు సాగునీళ్లు విడుదల చేశారు, గత నెల రోజుల తర్వాత ఎండిపోతున్న తమ పంట పొలాలకు లిఫ్ట్ మోటార్ల ద్వారా సాగునీళ్లు అందడంతో లిఫ్ట్ పరిధిలోని రైతులు ఆనందం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ శ్రీనివాసరావు ,లిఫ్ట్ ఆపరేటర్ పవన్, స్థానిక రైతులు గడ్డం విజయ్, ముత్తయ్య, వీరస్వామి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అధికారులు స్పందించడంతో ప్రజా జ్యోతి దినపత్రికకు పలువురు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

### లిఫ్టు ట్రాన్స్ఫర్మర్, మోటార్లు రిపేర్ చేసి నీళ్లు విడుదల చేసిన అధికారులు

మునగాల అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)

ప్రజా జ్యోతి దినపత్రికలో అక్టోబర్ 14న ప్రచురించిన పట్టించుకునే నాధుడు కరువు అనే ప్రత్యేక కథనానికి స్పందించిన నీటిపారుదల శాఖ డి ఈ ఆనంద్, ఏఈ శ్రీనివాసరావు తమ సిబ్బందితో గత రెండు రోజులుగా శ్రమించి ఎట్టకేలకు శుక్రవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఆకుపాముల కోదండ రామస్వామి



# 30 ఏళ్ల నిరీక్షణకు తెర..

## ఎందరు పిల్లలున్న పోటీ చేయొచ్చు

## ప్రభుత్వ ప్రకటనతో ఆనందంలో ఎక్కువ మంది పిల్లలున్న నేతలు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల సంఖ్య పెరిగే అవకాశం

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హత లేక గత 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారి నిరీక్షణకు తెరపడింది. ముగ్గురు పిల్లలు అంతకంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గురువారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ముగ్గురు పిల్లల నిబంధన ను తొలగిస్తున్నట్లుగా ప్రకటించింది. దీనితో గత 30 ఏళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలులేని రాజకీయ నాయకులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఎన్ని ఏళ్ల తర్వాత తాము పోటీ చేసే అవకాశం దక్కడం సంతోషంగా ఉందని వారంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పటివరకు ఏళ్ల తరబడి రాజకీయాల్లో, ప్రజాసేవలో కొనసాగుతున్న వారు పోటీ చేయడానికి అర్హత లేకపోవడంతో ఎవరో ఒకరికి మద్దతిస్తూ కాలం గడిపేస్తున్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండే అనేకమంది రాజకీయ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేసరికి పోటీ చేసే అవకాశం లేక మరొకరిని తీసుకువచ్చి పోటీలో నిలబెట్టే ఆనవాయితీ కొనసాగుతూ వస్తున్నది. ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టి ఆనవాయితీ ప్రారంభం అవడంతో ఇద్దరు పిల్లలు అంతకంటే తక్కువ ఉన్న వారిని, డబ్బులు ఉన్న వారిని వెతికి ఎన్నికల్లో నిలబెట్టే పరిస్థితులు గత 30 ఏళ్ల నుంచి నడుస్తూ వస్తున్నాయి. 1995లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్రాలు ఏర్పాటు అయిన ఇప్పటివరకు అలాగే కొనసాగుతూ వస్తున్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ముగ్గురు పిల్లలు అంతకు అంటే ఎక్కువ ఉన్న ఎన్నికల్లో పోటీ చేయొచ్చు అనే నిబంధనను తీసుకువచ్చింది. జనాభా పెరుగుదలను అరికట్టడానికి అప్పట్లో ప్రభుత్వాలు ఈ నిబంధనలను అమలు చేశాయి. కానీ ప్రపంచ దేశాలలో అనేక మార్పులు వచ్చిన నేపథ్యంలో జనాభా పెరుగుదల తగ్గిపోతూ వస్తున్నది. అనేక దేశాలలో పిల్లలు కనడం పై ప్రభుత్వాలే ప్రోత్సహిస్తూ వస్తున్నాయి. రానున్న 30 ఏళ్లలో మనదేశంలో సైతం యువకుల సంఖ్య భారీగా తగ్గిపోయే అవకాశం ఉన్నట్టుగా గణాంకాలు చెబుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని ఏపీ ప్రభుత్వం ఎక్కువ మంది పిల్లల్ని కణాలని ప్రోత్సహిస్తూ ఈ నిబంధనలను ఎత్తివేసింది. కానీ తెలంగాణలో ఇప్పటివరకు ఈ నిబంధన కొనసాగుతూ వస్తున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తామని ప్రచారం జరిగిన కార్యరూపం దాల్చలేదు. నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ఈ అంశంపై స్పష్టతనివ్వడంతో అనేకమంది రాజకీయ నాయకులు ఇక పోటీ చేసే అవకాశాలు ప్రభుత్వం కల్పించినందుకు గ్రామాలలో సంతోషంతో సందడి చేస్తున్నారు. ఎంతమంది పిల్లలు ఉన్నా పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించడంతో ఏళ్ల తరబడి అవకాశాల కోసం ఎదురుచూస్తూ వస్తున్న వారంతా ఒకసారిగా తాము సైతం అంటూ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు.





### ఎన్నికల్లో పోటీకి సిద్ధం: కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్

ఎందరు పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చుననే ప్రభుత్వ ప్రకటనతో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఏపూరి సతీష్ హర్షం వ్యక్తం చేశారు. అనేక ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న పోటీ చేసే అవకాశం లేక తనలాగా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో తాను కూడా ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ఏపూరి సతీష్ ప్రకటించారు.

### అవకాశం వస్తే పోటీకి సిద్ధం:

### సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చిలువేరు అంజయ్య

ప్రభుత్వం ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయొచ్చుననే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చిలువేరు అంజయ్య తెలిపారు. అనేకమంది గ్రామాలలో ప్రజాసేవ చేస్తూ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేక నిరాశకు గురి అవుతున్నారని తెలిపారు. ముగ్గురు పిల్లలు ఉన్నందున తాను ఎన్నికల్లో పోటీ చేయలేకపోయానని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం తో పార్టీ అవకాశం కల్పిస్తే పోటీ చేయడానికి తాను సిద్ధమేనని చిలువేరు అంజయ్య ప్రకటించారు.

# సుప్రీం చీఫ్ జస్టిస్ పై దాడి... ఖండించిన ఎమ్మార్పీఎస్



**హాలియా,అక్టోబర్17(ప్రజా జ్యోతి) :**

భారత అత్యున్నత పదవిలో ఉన్న సుప్రీం చీఫ్ జస్టిస్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడి యావత్ న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యం పై జరిగిన దాడిగా పలువురు నాయకులు ఖండించారు.దాడిని ఖండిస్తూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు శుక్రవారం అనుముల కార్యాలయం ముందు నల్ల జెండాలు చేతబూని నిరసనకార్యక్రమం చేపట్టారు. అనంతరం.తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరగడం దారుణమన్నారు .దేశంలో రక్షణ కొరవడిందన్నారు.గవాయిపై కేవలం వ్యక్తిగత దాడి కాదని.. భారత రాజ్యాంగం పై దాడి అని మండిపడ్డారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదిష్ మాదిగ,మండల అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ,విహెచ్ పిఎస్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ,కొండల్, వెంకన్న,సైదయ్య, రాజశేఖర్, విజయ్,( పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలంటూ జర్నలిస్ట్ ల నిరసన

**మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ) :**

సాక్షి దిన పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై ఏపీ ప్రభుత్వం పెట్టిన కేసులను నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడ లో జర్నలిస్ట్ లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్బంగా ధనుంజయ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులుఎత్తివేయాలని. పత్రిక స్వేచ్ఛను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ జర్నలిస్ట్ లు నినాదాలు చేశారు.అనంతర%శీ% పలువురు జర్నలిస్ట్ లు మాట్లాడుతూ రాజ్యాంగంలో నాలుగో స్తంభం గా పేర్కొంటూనే ఏపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించి వేస్తుందని అన్నారు. సాక్షి కార్యాలయనికి



పోలీసులు నోటీసుల పేరిట ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు వాడపల్లి రమేష్,ఎం డి అస్లాం,అయూబ్, రంగా శ్రీనివాస్,ఖాజా నాజీముద్దీన్,నామిరెడ్డి నరేందర్ రెడ్డి సునీల్, జంగా లక్ష్మన్,కాతోజు నాగాచారి,రాచకొండ రమేష్ బాలాజీ రావు. కరుణాకర్. అశోక్. వేణుగోపాల్ రెడ్డి. వెంకన్న రామకృష్ణ. పుప్పాల యాదగిరి. శేఖర్. వెంకటేశ్వర్లు. హరీష్. తోఫిక్. రఫీ. ఉమర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఏఎంసీ చైర్మన్ తిరుపతమ్మ సుధీర్.

**నడిగూడెం, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి:**

ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో నడిగూడెం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకము ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మొద్దని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి,సన్న రకాలకు కింటాకు 500 బోనస్ పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో గ్రేడ్ ఎ రకం ధాన్యం కింటాకు 2389 రూపాయలు,సాధారణ రకము ధాన్యం కింటాకు 2369 రూపాయలకు కొనుగోలు చేస్తుందని,తేమ శాతం 17 ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు,ఎస్సై జి అజయ్ కుమార్,ఆర్ఐ లు గోపాలరావు,మల్సూర్, ఏఈఓ పిచ్చయ్య,డైరెక్టర్ బీరవల్లి సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గుండు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్నా శ్రీనివాస్,బాణాల నాగరాజ్, కత్తి విజయ్,శ్రీరాముల శ్రీనివాస్,కాసాని గోపీనాథ్, కుంభజడ నరేష్,సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి,రైతులు పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జస్టిస్ బి. ఆర్ గవాయిపై దాడి వెనుక ఉన్న శక్తులను శిక్షించాలి

## -ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ



**అడ్డ గూడూరు అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)-.**

సామాజిక ఉద్యమాల పెద్దన్న ఎం.ఆర్.పి.ఎస్ అధినేత పద్మశ్రీ మంద క్రిష్ణ మాదిగ ఆదేశానుసారం ఈనెల 7వ తారీఖున సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి శిక్షించాలని నేడు అడ్డగూడూర్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాట్లాడుతూ జస్టిస్ బి.ఆర్ గవాయి పై దాడి చేసిన శక్తులను గుర్తించి సుప్రీం కోర్టులో ప్రజాస్వామికా వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి ఈ దాడి అణాగారికమైంది ఈ దాడి ప్రజాస్వామ్యం పై దాడీగా పరిగానిచల్సిన అవసరం ఉంది ఇది యావత్ దళిత సమాజం పై దాడిగా అభివర్ణించారు జస్టిస్ బి ఆర్ గవాయి దళితుడైనందునే ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేక ఆహంకారపూరీతంగా ఈ దాడికి పాల్పడ్డారు దాడికి పాల్పడిన వ్యక్తి పై దేశ ద్రోహం కేసు నమోదు చేసి దాడి వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు, ఎం.ఆర్.పి.ఎస్ అడ్డగూడూర్ మండల ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్, సీనియర్ నాయకులు బాలెంల రాజు గజ్జెల్లీ రవి బాలెంల మహేందర్ బుర్రు అనిల్ దర్శనలా సతీష్ మందుల ఐలయ్య డప్పు యాదగిరి పోలికేక బాబు రావు గజ్జెల్లీ క్రిష్ణ గూడెపు దామొదర్ బాలెంల పరుశురాం తదితరులు పాల్గొన్నారు

# పిఎసిఎస్ అనంతగిరి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**అనంతగిరి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**

అనంతగిరి మండల ఫరిధిలోని అనంతగిరి, బొజ్జగూడెం తండా, మొగలైకోట గ్రామాలలో శుక్రవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అనంతగిరి మండల డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్ మరియు పిఎసిఎస్ చైర్మన్ డేగ బాబు ప్రారంభించినారు ఈ సంధర్భంగా చైర్మన్ డేగ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఏగ్రేడ్ ధాన్యానికి 2389 రూపాయలు, బిగ్రేడ్ సన్నరకం ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు మరియు క్వింటాకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో విక్రయించి లాభాలు పొందాలని అన్నారు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతులు తమ యొక్క పట్టాదారు పాసు పుస్తకం జీరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్, బ్యాంకు ఎకౌంట్ జీరాక్స్ ప్రతులను కొనుగోలు కేంద్రం సిబ్బందికి అందజేయాలని అన్నారు ఈకార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు బోడపుడి సత్యనారాయణ, ఆర్ ఐ నగేష్, ఏ ఈ ఓ అన్వేష్, పి వీరయ్య, సిహెచ్ విశ్వేశ్వరరావు, కే దాసు కాశయ్య, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయిపై దాడి అమానుషం - రాకేష్ కుమార్ మాదిగ



**చింతలపాలెం అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)**

: భారత ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయిపై జరిగిన దాడి అమానుషమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్ కుమార్ మాదిగ ఖండించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, అనుబంధ సంఘాల నాయకత్వంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేందర్ రెడ్డికి మెమొరాండం అందజేశారు. అనంతరం రాకేష్ కుమార్ మాదిగ మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా జరిగిన దారుణ దాడి అని, న్యాయవ్యవస్థను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. హింస, బెదిరింపులకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదు అని అన్నారు. ఇలాంటి దాడులను ప్రజలు ఏకగ్రీవంగా ఖండించాలని పిలుపునిచ్చారు. దాడికి పాల్పడిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింత్రియాల బాలచంద్రుడు, చిలక యేసు, ఎల్ హెచ్ పిఎస్ నాయకులు సైదులు నాయక్, విజయ్, చింతలపాలెం, రెబల్లె గ్రామాల అధ్యక్షులు చింత్రయాల గోపి, వెంకటేశ్వర్లు, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు పెద్దపొంగు శ్రీను, నాయకులు రామారావు, మణిరత్నం, బొంగరల వెంకటేశ్వర్లు, విజయ్, సురేందర్, ప్రభాకర్, శ్రీనివాస్, సుందర్ రావు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై పోరాడకపోతే బీసీల భవిష్యత్తుకు ప్రమాదకరం

**మునగాల అక్టోబర్ 17 ప్రజా జ్యోతి**

బీసీ రిజర్వేషన్లపై బీసీ వర్గాల ప్రజలు పోరాటం చేయకపోతే బీసీలలో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులకు ఉద్యోగాలు రాని పరిస్థితి ఏర్పడిందని బీసీ సంఘం జిల్లా కార్యదర్శి వల్లోజు వసంత కుమార్ అన్నారు. నేడు జరిగే బందుకు కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, సిపిఐ, ఎమ్మార్పీఎస్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, బిఎస్ఎఫ్ఐ ,వామపక్ష పార్టీలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపారని అన్నారు. 60 శాతం పైగా ఉన్న బీసీ ల కు తక్కువ రిజర్వేషన్లు ఉండడం వలన బీసీ అభ్యర్థులకు ఎక్కువ మార్కులు వచ్చిన ఉద్యోగాలు రావడం లేదని ఇప్పుడు బీసీ వర్గాలు పోరాటం చేయకపోతే విద్యార్థులు నిరుద్యోగుల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని అన్నారు. స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగ అధిక రాజకీయ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలని నేడు జరిగే బందుకు అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బిసి యువజన నాయకులు గడ్డం విజయ్ యాదవ్, వాడపల్లి నరేష్ ముదిరాజ్, బత్తుల రాంబాబు, బాల లింగయ్య గౌడ్ ,మణికంఠ ,సతీష్, నరేష్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు



# స్ఫూర్తి ఫౌండేషన్ చేనేత కార్మికులకు బియ్యం పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని చేనేత కార్మికులకు దీపావళి పండుగను పురస్కరించుకొని సుమారు 25 చేనేత కుటుంబాలకు స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాద్, ఉమ చక్రబోర్తి సంయుక్తంగా కార్మికులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికులకు పని సరిగ్గా లేక కుటుంబ పోషణ కష్టతరంగా మారిన తరుణంలో వారికి తోడుగా నిత్యవసర వస్తువులు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ సీత మురళి, యాదగిరి, కృష్ణ, శంకరయ్య, వెంకటేష్, ధర్మేష తదితరులు పాల్గొన్నారు.



# ఐకేపీ కేంద్రం ను ప్రారంభించిన పాలకీడు తహసీల్దార్ కమలాకర్

**పాలకవీడు, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):**



సన్న రకం, దొడ్డు వడ్ల కొనుగోలు కేంద్రం ను పాలకీడు తహసీల్దార్ కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సన్న రకం వడ్లు, దొడ్డు రకం వడ్లు రైతులు అరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ “500 బోనస్ ఇవ్వటం జరుగుతుంది రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ధాన్యం రేటు క్వింటా ఒక్కంటికి ఏ గ్రేడ్ రూ.2389/- కామన్ గ్రేడ్ రూ. 2369/- కొనుగోలు చేయబడును. సన్న ధాన్యంనకు క్వింటాలకు (ఫైన్ వెరైటీ ధాన్యం) ప్రభుత్వం రూ. 500/- బోవస్ ఇస్తుంది.రైతులందరు వరి ధాన్యాన్ని ప్యాడి క్లీనర్లతో తూర్పార పట్టుకొని తాలు, మట్టిపెళ్లలు లేని ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి, లేని యెడల కొనుగోలు చేయబడవు.రైతు వరి ధాన్యం కొనుగోలు కేంద్రమునకు ధాన్యం తీసుకవచ్చిన వెంటనే పేరు రిజిస్ట్రేషన్ చేసుకొని టోకెన్ పొందాలి.రైతులు ఈ క్రింది డాక్యుమెంట్లు ఇచ్చిన తర్వాతనే ధాన్యం కొనుగోలు చేయబడును.పట్టాదారు యొక్క వాడకంలో ఉన్న బ్యాంకు పాసుబుక్ జీరాక్స్ మాత్రమే అంగీకరించబడును.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**వలిగొండ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

: రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో వలిగొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, మండలంలోని మాందాపురంలో,నాతాళ్ళగూడెం లో, అక్కంపెల్లి లో, లింగరాజుపెల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, వారి బలోపేతానికి కృత నిశ్చయంతో ముందుకు వెళుతుందని, ధాన్యం కొనుగోళ్ళ త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని నాణ్యతగా చేసుకోనీ ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. అధికారులు కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని రవాణా చేసి వెంటనే డబ్బులు 48 గంటలలో రైతుల ఖాతాలలో జమ చేసేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇటీవల కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్యపడవద్దని, రైతులు మధ్య దళారీలకు ధాన్యం అమ్ముకొని



నష్టపోవద్దని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా అధికారి రోజా రమణి, డీఆర్డీఏ పిడి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, ఎంపిడిఓ జల%శీ%దర రెడ్డి,తహశీల్దార్ దశరథ, అంజనీదేవి, డిటీసీస్ బలమని, మార్కెట్ చైర్మెన్ భీమానాయక, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, గుర్రం లక్ష్మ రెడ్డి, పలుసం సతీష్, బత్తిని సహదేవ్, బొల్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, ఉలిపే మల్లేశం, కేశిరెడ్డి నీరజ వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంబంధం లేని వారు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్నారు

**తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని సస్పెండ్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ కోరిన సిపిఐ మండల కార్యదర్శి భాస్కర్**



**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) : కళ్యాణ లక్ష్మి చెక్కులను సంస్థాన్ నారాయణపురం మండలం తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి తన ఇష్టం వచ్చిన వారితో పంపిణీ చేయిస్తున్నాడని సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ ఆరోపించారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండలం తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందులో అధికారులు కానీ మాజీ ప్రజాప్రతినిధులు కానీ పంచితే బాగుండేది అన్నారు. కానీ తాసిల్దార్ ఎటువంటి అర్హత లేని వారితో, ఆ చెక్కులకు సంబంధం లేని వారితో పంపిణీ చేయిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ఈ విషయమై ప్రశ్నించిన నా ఇష్టం వచ్చినట్లు పంచుతానంటూ పేర్కొంటున్నాడని ఆరోపించారు. తక్షణం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఈ విషయంపై విచారణ చేసి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని దుబ్బాక భాస్కర్ కోరారు.

# టీకాలతోనే గాలికుంటు వ్యాధి నివారణ

**తుంగతుర్తి, అక్టోబర్ 17,(ప్రజా జ్యోతి)**



పశువులకు సమయానికి టీకాలు వేస్తే గాలికుంటు వ్యాధి నివారించవచ్చని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఆకుల నరేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుగుపల్లి, వెంపటి గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసి మాట్లాడారు. పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకితే పాల ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు. రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మేరకు 159 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఎస్ఏ రాజశేఖర్, వీఏ రవి, ఓఎస్ నాగరాజు, గోపాలమిత్ర కుంచాల శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాలను ప్రారంభించిన తాసిల్దార్ , ఎంపీడీవో

**మునగాల అక్టోబర్ 17 ప్రజా జ్యోతి**

మునగాల మండలంలోని బరాకతి గూడెం ,ఆకుపాముల ,గణపవరం గ్రామాలలో రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలను మునగాల మండల తాసిల్దార్ సరిత మరియు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న రకం వడ్లు పండించిన రైతులు ఈ ఐకెపి కేంద్రాలలో అమ్ముకోవడానికి వీలుగా ఉంటుందని రైతులు వడ్లను ఆరబెట్టుకొని 17% లోపు మాయిచ్చర్ ఉండేలా చూసుకొని ప్రభుత్వం ఇచ్చే బోనస్ను పొందాలని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు,వ్యవసాయ అధికారి బుంగరాజు, మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ,ఆకుపాముల సొసైటీ చైర్మన్ వల్లపు రెడ్డి



రామిరెడ్డి, సీఈఓ శ్రీనివాసరావు కిసాన్ సెల్ అధ్యక్షులు నర్రా శ్రీపాల్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు రాయపూడి వెంకన్న, క్లర్క్ ఆర్. అంజిరెడ్డి, వీరబాబు మరియు బరగతి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామెల్ , దేవరం వెంకటరెడ్డి, కాసర్ల వెంకట్, సొసైటీ సిబ్బంది బసవయ్య, వెంకటేష్ ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలు వెంటనే ఆపాలి

**హాలియా,అక్టోబర్17(ప్రజా జ్యోతి)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న సాక్షి మీడియాపై దాడులు కక్ష సాధింపు చర్యలు ఉద్దేశ పూర్వక కేసులను వెంటనే ఆపాలని హైదరాబాదులో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పోలీసుల జులుం ను నిరసిస్తూ శుక్రవారం హాలియా పట్టణంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు.పత్రికా స్వేచ్ఛను సవాలు చేస్తూ సాక్షి పత్రిక జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే జర్నలిస్టులపై పెట్టిన కేసులను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిజాలు రాసే మీడియాను అనగదొక్కాలని చూస్తూ అక్రమ కేసులు పెడితే సహించబోమన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ సాక్షి ఇంచార్జ్ నాతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అవుతా సైదులు,పోలే రవి,లింగాల ప్రభాకర్,ఆకారపు నరేష్,జర్నలిస్టులు వద్ది రెడ్డి వెంకట్ రెడ్డి,చాపల నరేందర్,కూన్ రెడ్డి బాల కోటిరెడ్డి,మనాది రవీందర్,అలుగుల వెంకట్ రెడ్డి, అట్లెం రవీందర్,కూన్ రెడ్డి రామ్ రెడ్డి,బత్తుల సూరయ్య,అశోక్, సైదిశ్వర్,జానారెడ్డి,కోటయ్య, మహమ్మద్ కరీం,జువ్వి రాజు, అబ్రార్,సముద్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**భువనగిరి,అక్టోబర్ 17.**





(ప్రజాజ్యోతి క్రైమ్)భువనగిరి పట్టణం లో ని జగదేవపూర్ చౌరస్తా వద్ద గత వారం రోజుల క్రితం టు వీలర్ పై వెళుతున్న యాఖుబ్ అనే వ్యక్తి ని కారు ఢీకొట్టడం తో ఆసుపత్రి లో చికిత్స పొందుతూ శు క్రవారం మరణించడం జరిగింది.ఇక వివరాల్లోకి వెళితే,భువనగిరి పట్టణం లో ని హన్మాపూర్ బ్రిడ్జి వద్ద నివాసం ఉండే యాఖుబ్ 30సం,అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం జగదేవపూర్ చౌరస్తా నుండి పాల ప్యాకెట్ లు కొనుగోలు చేసి టు వీలర్ హోండా షైన్ పై వెళుతుండగా %టూ05ఖీజీ% 5383 గల కారు అతి వేగం తో అజాగ్రత్త గా నడుపుకుంటూ వచ్చి,ఢీకొట్టగా తలకు చాలా బలమైన గాయాలు కావడం తో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించడం జరిగింది.ఆ తరువాత హైదరాబాద్ లోని ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఈరోజు మరణించడం జరిగింది. మృతునికి ఏడాదిన్నర పాప ఉంది. నిరుపేద కుటుంబం పెద్ద దిక్కు కోల్పోవడం తో భార్య బంధువులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతుడి భార్య పిల్లలను ప్రభుత్వం ఎమ్మెల్యే,ఎంపి మానవత దృక్పథం తో ఆదుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# శ్రీసాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో సీపీఆర్ పై అవగాహన సదస్సు

## ప్రతి ఒక్కరు సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

## డాక్టర్ నరేష్ మామిడి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(ప్రజాజ్యోతి**

):ప్రస్తుత పరిస్థితులలో కార్డియో పల్మనరీ రెసిసికేషన (సీపీఆర్)పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ ఛాతీ వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు.ఈనెల 13 నుంచి 17 వరకు సిపిఆర్ పై నిర్వహించే అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీసాయి సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో వెన్నెల ఆస్పటల్ ఆధ్వర్యంలో సీపీఆర్ పై అవగాహన కార్యక్రమ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మామిడి మాట్లాడుతూ గుండె ఆగిపోవడం లేదా శ్వాస ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణకు అత్యంత కీలకమైన పద్ధతి సీపీఆర్ అన్నారు.అకస్మాత్తుగా హార్ట్ స్ట్రోక్ వచ్చిన వ్యక్తులకు సిపిఆర్ చేయటం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు.గుండెపోటు వచ్చిన రోగికి మొదటి కొన్ని నిమిషాల్లోనే సీపీఆర్ చేయడం ద్వారా జీవించే అవకాశాలు రెట్టింపు అవుతాయన్నారు.ఇటీవల వయసుతో సంబంధం లేకుండా హార్ట్ స్ట్రోక్ లు సంభవిస్తున్నాయని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు,విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించినప్పుడు కార్డియాలజిస్ట్ అరెస్ట్ జరుగుతుందని,అలాంటప్పుడు సీపీఆర్ చేస్తే వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చన్నారు.సీపీఆర్ చేసే విధానం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్దన్ రెడ్డి,డైరెక్టర్ దిర్శనపు అనీల్,ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్,వెన్నెల హాస్పిటల్ డైరెక్టర్లు బయ్య నారాయణ,బయ్య దయాకర్,సిబ్బంది నాగరాజు,రియాజ్, రమ్య, మాధురి, సాయి,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు జస్టిస్ పై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**వలిగొండ అక్టోబర్ 17(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిహారిగవాయి పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సాలిగంజి బిక్షపతి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ దశరథ కు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీహార్గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలనీ, దాడి వెనక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేలా దర్యాప్తు చేయాలనీ అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ దానయ్య, పల్లెర్ల సుధాకర్, పల్లెర్ల రామచందర్ మాదిగ, మోత్కూరు శ్రీరాములు, మాదిగ ఎదురుగట్ల యాదగిరి, ఎల్లంకి బాలయ్య, పల్లెర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే రాష్ట్ర వ్యాప్త బందుకు సిపిఎం సంపూర్ణ మద్దతు.

**నడిగూడెం ,అక్టోబర్ 17, ప్రజా జ్యోతి:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతూ సిపిఎం మండల కమిటీ, సభ్యులు శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు అన్ని ప్రజా సంఘాల నాయకులు, యువజన ,విద్యార్థి సంఘాలు పాల్గొంటాయని సిపిఎం మండల కార్యదర్శిబెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోనిసిపిఎం ఆఫీసులో జరిగినవిలేకరుల సమావేశంలో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన వర్గాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును గవర్నర్, రాష్ట్రపతులు ఆమోదించకుండా బిల్లును పక్కకు పెట్టడం దురదృష్టకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల చట్టం చేయకుండా అడ్డుకుంటూ తెలంగాణలో మాత్రం బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇస్తామని బిజెపి చెప్పడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం అన్నారు. బీసీలకు



స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుపడుతుంది బిజెపి ప్రభుత్వమే అన్నారు.77 ఏళ్ల భారతదేశ స్వాతంత్రంలో వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో సరైనరిజర్వేషను కేటాయించకుండా తీవ్రమైనఅన్యాయం చేసి గురి చేస్తూ ఆర్థికంగా సామాజికంగారాజకీయంగాఅనగతొక్కు తున్నారు,తెలంగాణలో రాజుకున్న బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి శగతగిలే విధంగాప్రజలంతాఐక్యంగాఉద్యమించాలని పిలుపునిచ్చారు,రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నదని,బీజేపీ పార్టీ నాయకులు, ఎంఎల్ఏలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్కు, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులురాకుండా, బీసీ అమలుకాకుండాకేంద్ర ప్రభుత్వంఅడ్డుకుంటున్నదని విమర్శించారు.దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదా పడ్డాయన్నారు.ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లీగల్గా సుప్రీంకోర్టులో పోరాడుతూనే, అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వంపై పోరాడితేనే సమస్యపరిష్కారమవుతుందని ఈ దిశగా చర్యలు తీసుకోవాలని బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు.

## కొనుగోలు కేంద్రాల ప్రారంభం.



**నాగారం అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.**

నాగారం మండల కేంద్రం లో మండల పరిధిలోని ఈటూరు ఫణిగిరి మామిడిపల్లి పస్తాల నాగారం బంగ్లా పేరబోయిన గూడెం గ్రామాలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని సూచించారు. సెంటర్ల వద్ద నిర్వాహకులు కనీస వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో మారయ్య ఏవో కృష్ణ కాంత్ ఏపీఎం వెంకన్న ఆర్ ఐ బాబా ఏఈఓ శ్రీనివాస్ సిసి సత్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు కడియం పరమేశ్వర్ కన్నెబోయిన వెంకట భిక్షం పానుగంటి నరసింహారెడ్డి నాతి వీరమల్లు అనంతల వెంకటయ్య కరుణాకర్ నాతి వెంకన్న అంబటి శ్రీను సైదులు పరుశురాములు నరసయ్య అంజయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బంధు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి**

**మునగాల అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)**

టిపిసిసి పిలుపుమేరకు బీసీల కోసం జరిగే బంధు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులను ,మండల నాయకులను కోరారు. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,మండల సమన్వయ కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల సభ్యులు మరియు ముఖ్య నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవాలని, ప్రతి ఒక్కరు తప్పక హాజరుకావాలని అన్నారు.



## బీసీల తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలి

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) : ఈనెల 18న తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించే బీసీల బందును విజయవంతం చేయాలని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం సాగించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ యోజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్, మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్, వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, యువజన సంఘాల బీసీ నాయకులు పాల్గొన్నారు.



## సిజెఐ పై దాడి చేసిన దుండగుడి పై కేసు నమోదు చేయకపోవడం సిగ్గుచేటు.

**నాగారం అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.**

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడి చేసిన దుండగుడి పై ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం సిగ్గుచేటు అని ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపెల్లి సోమశేఖర్ అన్నారు.శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాగారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లో చీఫ్ జస్టిస్ పైనే దాడి జరిగితే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.దేశం లో ఎన్నో కేసులను సుమోటోగా తీసుకున్న పోలీస్ లు సి జె ఐ విషయం లో ఎందుకు అలసత్వం వహిస్తున్నారు అని మండిపడ్డారు.

# గవర్నర్ వైఖరి నిరసిస్తూ, నాయకుల అరెస్టు ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):**

42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం గవర్నర్ ను కలిసేందుకు సిపిఎం బృందం ముందుగానే అపాయింట్ మెంట్ కోరగా ముందు ఇచ్చిన గవర్నర్ చివరి నిమిషంలో దానిని రద్దు చేసుకోవడాన్ని నిరసిస్తూ రాజ్ భవన్ ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల ఖండిస్తూ శుక్రవారం మధ్యాహ్నం సిపిఎం ఆధ్వర్యంలో మిర్యాలగూడలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రిజర్వేషన్ విషయంపై గవర్నర్కు మెమోరండం ఇచ్చేందుకు అనుమతి కోరగా ఇవ్వకుండా గవర్నర్ నిరంకుశంగావ్యవహరించారని ఆరోపించారు. శాంతియుతంగా రాజ్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైనదికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ సమస్యలుచెప్పుకునేందుకు గవర్నర్ అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఏకపక్షంగా



వ్యవహరిస్తున్న గవర్నర్ తీరును ప్రజలు ఖండించా లన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, అరుణ, ఊర్మిళ, పిల్లుట్ల సైదులు, గాయం వీరారెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, సూర్యం, రామకృష్ణ, చౌగాని వెంకన్న, వెంకటయ్య, శ్రీనివాస్, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం జరుగు న్యాయపోరాటంలో అందరూ భాగస్వాములు కావాలి



**మునగాల అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):**

బీసీ సమాజ హక్కుల సాధన కోసం 42% రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో నేడు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బీసీల బంద్‌ను విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజానీకానికి, యువతకు, రైతులకు, కార్మికులకు, దళిత, మైనారిటీ మరియు గిరిజన సంఘాల వారిని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తొగరు రమేష్ కోరారు..బీసీ జనాభా శాతం ప్రకారం 42% రిజర్వేషన్ మన జన్మ హక్కు అని,ఈ హక్కు కోసం పోరాటం రాజకీయ పరమైంది కాదనీ, సామాజిక న్యాయం కోసం జరుగు న్యాయపోరాటం లో అన్ని వర్గాలకు చెందిన బీసీలందరూ పాల్గొని మీ గళాన్ని వినిపించాలని అన్నారు.

# బిసి బంద్ విజయవంతం చేయాలి



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరసిస్తూ బీసీ సంఘాలు అన్ని పార్టీలు ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ విజయవంతానికి భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలూ సహకరించాలని బిసి సంఘం జిల్లా నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బంద్ కు మండలంలోని విద్యాసంస్థలు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు సహకరించాలని తెలిపారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి




**మునగాల అక్టోబర్ 17 ప్రజా జ్యోతి**

మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ఖో ఖో పోటీలను నిర్వహించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి తాసిల్దార్ సరిత ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ముఖ్యం. కానీ ప్రస్తుత కాలంలో విద్యార్థులు చరవాణిలకు ఆకర్షులై క్రీడలకు దూరమవుతున్నారు. ఫలితంగా శారీరక దృఢత్వం కోల్పోతున్నారనేది వాస్తవం. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతు కోదాడ నియోజకవర్గ స్థాయి అండర్- 14, 17 బాలురు బాలికల విభాగంలో ఖో.ఖో క్రీడల్లో మొత్తం 28 టీములు పాల్గొన్నారు, 350 అంది క్రీడాకారులు పాల్గొన్నారు, 50 మంది పీఈటీలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు

**గుండాల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలో శుక్రవారం రోజు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తాలు ఒడిపిలి మట్టి లేకుండా గ్రేడ్ వన్ ధాన్యాన్ని తెచ్చి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని అన్నారు ప్రభుత్వం



రైతులకు సహకారం అందించాలనే ఆలోచనతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు రైతులు ఈ కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు సన్న ఒడ్లు అమ్మిన వారికి 500 బోనస్ ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని దీన్ని మండల రైతులు ఉపయోగించుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం గౌడ్ డిప్యూటీ తాసిల్దార్ నీలిమ మాజీ ఎంపీపీ నూనముంతల వెంకటేశ్వర్లు గ్రామ పరిపాలన అధికారి లింగయ్య మండల వ్యవసాయ అధికారి సూరజ్ కుమార్ ఏఈఓ క్రాంతి కుమార్ కొమురయ్య విద్యాసాగర్ రెడ్డి సీఈఓ నాగయ్య హనుమంతు సోమన్న మంగ రైతులు తదితరులు పాల్గొన్నారు

# సుప్రీంకోర్టు సిజె గవాయిపై దాడికి ఎమ్మార్పీఎస్ నిరసన

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**

సుప్రీంకోర్టు సిజె గవాయిపై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిజే గవాయి పై దాడి చేసిన దుండగుని వెంటనే కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల లింగస్వామి, బహుజన ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షులు నల్ల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, శ్రీ రేణుక ఎల్లమ్మ కమిటీ అధ్యక్షులు చెరుకు నరసింహ, రజక సంఘం మండల అధ్యక్షులు ఐతరాజు బిక్షపతి, కొమ్ము లక్ష్మణ్, దయాకర్, వడ్డేపల్లి యాదగిరి, గుట్ట బిక్షపతి, సిరిపంగి గంగయ్య, పోతగల మల్లయ్య పోతగల యాదగిరి, సురేందర్ ఉన్నారు.



# బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు..

**నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని.**

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపు**

**నార్కట్ పల్లి, అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి):**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% శాతం రిజర్వేషన్లు బీసీలకుఅమలు చేయాలని కోరుతూ ఈనెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని , రాజకీయ రంగాల్లో బీసీ లకు అవకాశాలు పెరగాలని బీసీ కుల గణన నిర్వహించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని... బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదమనీ.. ఎమ్మెల్యే చెప్పారు.. రేపు అనగా 18 నాడు జరిగే బంద్ లో నకిరేకల్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ పాల్గొనాలని ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పిలుపునిచ్చారు.



# రాములు హఠాత్ మరణం తీరని లోటు ..పలువురి సంతాపం

**నాగార్జునసాగర్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)**



పైలాన్ కాలనీకి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మధిర రాములు అకస్మాత్తుగా మృతి చెందిన చాలా బాధాకరమని పలువురు ఆయన మరణం పట్ల కొనియాడారు. పైలాన్ కాలనీలోని ఆయన స్వగృహమందు శుక్రవారం అంతిమయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో మధిర రాములు భార్య కుమార్తె లు,బంధువులు,స్నేహితులు, కాలనీవాసులు,శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా పలువురు రిటైర్డ్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాములు సమాజం కోసం ఎన్నో మంచి పనులు చేశారు,వారి స్ఫూర్తితో ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిరు ఆయన గురువుగా ఏ స్వార్థం లేకుండా ప్రజల మంచి కోరిన ఒక గొప్ప మహనీయులు రాములు అని అన్నారు,ఆయన ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటారని కొనియాడారు.

# డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్న గోదాసు పృథ్వీరాజ్



**రామన్నపేట అక్టోబర్ 17 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఎంపికలో భాగంగా శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన అభిప్రాయ సేకరణ లో తనకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ తెలిపారు. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన అభిప్రాయ సేకరణకు కు విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు శ్రీ సంజయ్ రౌత్ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని విన్నవించినట్లు తెలిపారు. తానుఎన్ఎస్ యుఐ లో యువజన కాంగ్రెస్ లో మరియు పిసిసి కార్యదర్శిగా పనిచేయడం జరిగిందని డిసిసి అధ్యక్షుడిగా అవకాశమిస్తే పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా లఘు చిత్రాలు,ఫోటోల పోటీలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):పోలీసు అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఉత్సాహవంతులైన వారికి షార్ట్ ఫిల్మ్, లఘు చిత్రాలు,ఫోటోల పోటీలు తెలిపే విధంగా ఉండే తక్కువ విడిది గల షార్ట్ ఫిల్మ్స్,రీసెంట్ ఫోటోలు,ఆర్టికల్ లపై కాంపిటీషన్ నిర్వహిస్తున్నాము. ఆసక్తి గల వారు వారి వద్ద ఉన్న షార్ట్ ఫిలిమ్స్, పోలీసు ప్రతిభ తెలిపే రీసెంట్ ఫోటోస్, న్యూస్ ఆర్టికల్స్ ను జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు ప్రజల సంబంధాల అధికారికి ఈ నెల 23వ తేదీలోగా అందించాలి. వివరాలకు 7013923377 ను సంప్రదించవచ్చు. పోటీలో పాల్గొనడానికి ఈ క్రింది దశలను అనుసరించండి:




1. పాల్గొనడానికి క్రింది లింక్‌పై క్లిక్ చేయండి.

# నిబంధనలు పాటించని ఆయిల్ బంక్ యజమానులు

### కనిపించని కనీస సౌకర్యాలు
### గాలికి వదిలేసిన గాలి మిషన్
### మచ్చుకైనా కనపడని మరుగుదొడ్లు
### ఎప్పుడు తనిఖీ చేయని సివిల్ సప్లయ్ అధికారి

**పాలకవీడు, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):**

పాలకవీడు మండలంలో ఉన్న 5 పెట్రోల్ బంకుల్లో ఏ ఒక్క బంకు




యజమాని నిబంధనలను పాటించిన దాఖలాలు లేవని ప్రజలంటున్నారు.. పెట్రోల్, డీజిల్ వ్యాపారానికి ఇస్తున్న ప్రాధాన్యత కనీస అవసరాలకు ఇవ్వడం లేదనేది కళ్ళముందు కనిపిస్తున్న నిజం, తరచూ తనిఖీలు చేయాల్సిన సివిల్ సప్లయ్ అధికారులు అటువైపు తొంగిచూడడం లేదు. బంక్ లో పొందాల్సిన సేవలపై పౌరులకు అవగాహనలేకపోవడంతో బంక్ యజమానులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరి స్తున్నారు. బండ్లకు ఎయిర్ చెక్ తో పాటు ఇతర 15 రకాల సేవలను బంకుల్లో అందించాల్సి ఉండగా ఎవరూ పట్టించుకోవడం లేదు.

## ఐదు బంకు లలో ఒకే పరిస్థితి

మండలంలో టూ వీలర్స్ వెహికల్స్, ఫోర్ వీలర్లు, ఆటో రిక్షాలు,ఇతర త్రీ వీలర్ వె హికల్స్, స్కూల్ బస్సులు, లారీలు, టిప్పర్లు జేసీబీలు, ప్రొక్లెయిన్లు, కోత మిషన్ లు ఇలా అనేక రకాలన వాహనాలకు ఇందనాన్ని ఉపయోగిస్తుంటారు. మండలవ్యాప్తంగా వివిధ ఆయిల్ కంపెనీలకు చెందిన 5 పెట్రోల్, డీజిల్ బంక్ లు ఉన్నాయి. నిత్యం సుమారు రూ పది లక్షల వరకు సేల్స్ అవుతున్నట్లు అంచనా. పెట్రోల్, డీజిల్ అమ్మకాలకు



పరిమితం కాకుండా 15 రకాల సేవలు అందించాల్సి ఉంది. బంక్లో ఉచితంగా ఎయిర్ చెక్ చేయడంతోపాటు క్లీన్ టాయిలెట్స్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, తాగునీరు పెట్టాలి. వీటితోపాటు కంప్లెయింట్ అండ్ సజేషన్ బాక్స్, పనివేళలు తెలిపే బోర్డు, అగ్ని ప్రమాద పరికరాలు, ఇసుక నింపిన బకెట్లు, ధరల పట్టిక, ఇంధనం కొలత పరికరాలు, ఎమర్జెన్సీ కాల్ నంబర్ వంటివి బంక్లోకి ఎంటర్ కాగానే కనబడేలా ఏర్పాటు చేయాలి. ప్రతి బంక్ లో ఆయిల్ కంపెనీకి చెందిన లోకల్ ఆఫీసర్ పేరు వారి ఫోన్ నంబర్ వినియోగదారులకు కనబడేట్లు విధిగా పెట్టాలి. ఏ బండిని ట్యాంక్ ఫుల్ చేయొద్దని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలి. అయితే వీటిలో ధరల పట్టిక, నో స్మోకింగ్, నో సెల్ఫోన్, ఇంజిన్ ఆపు చేయండి వంటి సూచికలు పెట్టి మిగతా సేవల జోలికి వెళ్లడం లేదు.

## ఉత్సవ విగ్రహాల్లా ఎయిర్ మిషన్లు....

తనిఖీ ఆఫీసర్లకు కనబడేలా బంక్లో లో ఒక మూలకు ఎయిర్ చెక్ మిషన్ పెట్టి సర్వీస్ చేయడం లేదు. కస్టమర్లు ఎప్పుడు ప్రశ్నించినా రిపేర్లో ఉందని దాటవేస్తున్నారు. కొన్ని బంకుల పక్కన తెలివిగా ప్రైవేట్ పక్చర్ షాప్లు రన్ చేయిస్తున్నారు. లైసెన్స్ లు పొందడానికి ఏర్పాటు చేసిన టాయిలెట్స్ కస్టమర్లకు అందుబాటులో ఉండడం లేదు. ఉన్న వాటికి తాళాలు వేసేశారు. ఫుయల్ కొలతలపై అనుమానం వచ్చినప్పుడు నిలదీస్తున్న వినియోగదారులు అసలు తాము పొందాల్సిన సర్వీస్ లపై అవగాహన లేదు. తనిఖీలతో పరిష్కరించాల్సిన అధికారులు మా మూళ్లతో సైలెంట్ అవుతున్నారు. ఒక్కో బంకులో డేన్సిటీ కూడా చూపించదు అదేమిటి డేన్సిటీ చూపించటం లేదని వినియోగదారుడు అడిగితె అది ఖరాబు అయింది బాగుచేస్తాం, అని చెబుతూనే కాలం వెళ్ళబుచుతున్నారు కనీసం త్రాగు నీరు కూడా లేని బంకులు ఉన్నాయి. ఎలా ఉన్నా మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు మా మీద ఎవరూ కంప్లైంట్ చేయరనా?

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):**

అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా మెరుగైన వైద్య సేవలు అందించి మన్ననలు పొందాలని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ ఇమేజ్ అండ్ ఫీటల్ మెడిసిన్ సెంటర్ ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ఆర్ఆర్ ఇమేజ్ అండ్ ఫీటెల్ మెడిసిన్ సెంటర్ ను ఏర్పాటు చేసిన డాక్టర్ రాకేష్, డాక్టర్ రేవతిని అభినందించారు. ఈ నెల 25న హుజూర్ నగర్ లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దాదాపుగా 150 ప్రైవేటు కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయని తెలిపారు. 2వేల నుంచి 5వేల వరకు ఉద్యోగ అవకాశాలు యువతకు లభించే అవకాశం ఉందన్నారు. అనంతరం డాక్టర్ మట్టా రాకేష్ మాట్లాడుతూ ఆర్ఆర్ ఇమేజ్ అండ్ ఫీటల్ మెడిసిన్ సెంటర్ లో అల్ట్రా సౌండ్ స్కాన్, డాప్లర్ స్టడీస్, ఫెటల్ స్కాన్స్, ఫెటల్ ఇంటర్వెన్షన్స్,రేడియోలాజికల్ ఇంటర్వెన్షన్స్, జెనెటిక్ అండ్ బ్లడ్ టెస్ట్ లు, సిటీ స్కాన్ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా నూతనంగా ఏర్పాటు చేసిన తమ మెడిసిన్ సెంటర్ ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పీసీసీ నాయకులు చకిలం రాజేశ్వర రావు,సీహెచ్.లక్ష్మీనారాయణ రెడ్డి,డాక్టర్ జాస్తి సుబ్బారావు,మట్టా పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,డాక్టర్ మట్టా రాకేష్, డాక్టర్ చందు రేవతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి.అంజద్ అలీ,నాయకులు చింతమల్ల రమేష్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, రావుల రాంబాబు,మేకల శ్రీనివాస్, బైరు శైలేందర్,నాగుల వాసు,రంగు దిలీప్ కుమార్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బంద్ ను జయప్రదం చేయండి




సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న జరిగే బందును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం జరిగే బందును విజయవంతం చేయాలని కోరుతూ సిపిఎం,న్యూ డెమోక్రసీ,తెలంగాణ జన సమితి,బీసీ సంఘాలు,ఎమ్మార్పీఎస్,మాల మహానాడు,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం జరిగే బందుకు పట్టణ వర్తక,వ్యాపార వర్గాలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులుధర్మార్జున్, డేవిడ్ కుమార్,మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చింతలపాటి చిన్న శ్రీరాములు, సత్యనారాయణ పిల్లే, తల్ల మల్ల హసేన్, యాతాకుల రాజయ్య, ఎల్ భద్రయ్య, చెరుకు ఏకలక్ష్మి చల్ల మల్ల నరసింహ, ధనియాకుల శ్రీకాంత్, జె నరసింహారావు, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, మద్దెల జ్యోతి, షేక్ జహంగీర్, వీరబోయిన లింగయ్య, చిన్నపంగా నరసయ్య, నారా బోయిన వెంకట్, కునుకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిశుభ్రత మన అందరి బాధ్యత

## మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**

పర్యావరణ పరిశుభ్రత మన అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి అన్నారు.పట్టణ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు భాగంగా శుక్రవారం స్థానిక 21వ వార్డులో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో ఆయన



పాల్గొని మాట్లాడారు.ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి ఆయన వార్డులోని జివిపి ప్రాంతాన్ని శుభ్రపరిచారు.వీధుల పక్కన పెరిగిన కలుపు మొక్కలను తొలగించి, డ్రైనేజీలో టెమోఫోస్ మందు పిచికారీ చేయడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలు చేపట్టారు.పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి మూలమని,ప్రతి పౌరుడు వారంలో కనీసం ఒక గంట సమయాన్ని శ్రమదానానికి కేటాయించాలని సూచించారు.స్థానిక ప్రజలు కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొని స్వచ్ఛమైన సూర్యాపేట నిర్మాణానికి తమ మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఏ ఇ తిరుమలయ్య ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్ , టిఎంసి శ్వేత వార్డు వార్డు గంపల స్వాతి,పారిశుద్ధ్య పాల్గొన్నారు.



# బీసీ లకు అన్ని పార్టీల మద్దతు రాష్ట్రవ్యాప్తంగా బంద్



**మునుగోడు, అక్టోబర్, 17,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలో ని మణి గార్డెన్ లో జరిగిన బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు హైకోర్టు స్టే ఇచ్చిన విషయంలో బిసి జాక్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రేపు మండల కేంద్రంలో బంద్ పాటించాలని అన్ని రాజకీయ పార్టీలు,కుల సంఘాల తో విస్తృత స్థాయి సమావేశం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి గారి ఆధ్వర్యంలో నిర్వహిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్ మాట్లాడుతూ స్వాతాత్రం వచ్చి 78 సవత్సరాలు అయిన బీసీల బతుకులు మారలేవు అని అన్నారు.కొంత మంది హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల వ్యతేరేక శక్తులు అడ్డుపడం సరైంది కాదు అని మేము జనాభాలో 60 శాతం కు పైన ఉంటే మాకు కేవలం 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తే అడ్డుకుంటున్నారు మేము ఏమన్నా %మీూా,వీూ%, ముఖ్యమంత్రి పదవులు అడుగుతున్నామా స్థానిక ఎన్నికల్లో నా బీసీ ప్రజలు సర్పంచ్ లుగా ఎంపీటీసీలు గా జడ్పీటీసీ లుగా చేయకుండా అడ్డుపడడం సరికాదు బీసీ రిజర్వేషన్ల కు జీవో నెంబర్ 9 కి అడ్డు చెప్పకుండా రిజర్వేషన్లను ముందుకు పోయే విదంగా చేయాలని అన్నారు.వివిధ అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు బీసీ ఉద్యంలో ముందుండి పోరాడుతం అని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు మాజీ తాజామిర్యాల వెంకన్న ఈదులకంటి కైలాసం ,బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పెంబల జానయ్య,భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు మందుల సత్యం,సీపీఐ పార్టీ మండల కార్యదర్శి చాపల శ్రీను,సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలుగురి నర్సింహ,మరియు %ూ౯ఖీ% జిల్లా కార్యదర్శి తిరుపారి వెంకటేశ్వర్లు, సీపీఎం మండల నాయకులు లింగస్వామి,డోలు దెబ్బ జిల్లా నాయకులు మాలిగా యాదయ్య ఎంపీటీసీ మాజీ జిట్టగొని యాదయ్య,సీపీఐ పార్టీ రైతు సంఘం నాయకులు గురిజ రామచంద్ర%శీ% బిసి సంఘం నాయకులు ఎరుకొండ శ్రీను,నేరటి మల్లేష్,తాటికొండ సైదులు, ఈర్ల లింగస్వామి, ఆనంతుల సాయి గౌడ్, కాంగ్రేస్ నాయకులు మారగొని అంజయ్య గౌడ్, సాగర్ల లింగస్వామి నాయకులు బొల్లం సైదులు ,కందుల లింగస్వామి,మాదగోని నరేందర్ ఉప్పునూతల శ్రీశైలం,నకరేకంటి యాదయ్య,నవీన్, శరత్ బాబు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె,ఊపిరితిత్తుల పునర్జీవనం(సి పి ఆర్) గురించి అవగాహన కార్యక్రమం



**పాలక వీడు, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):**

గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సి పి ఆర్) వారోత్సవం లో బాగంగా మండల పరిధి లోనీ డెక్కన్ సిమెంట్ కర్మాగారం భవానీపురం వైద్యాధికారి డాక్టర్ అచ్యుత్ , పాఠశాల యందు సామాజిక అరోగ్య అధికారి సల్వాది శ్రీనివాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డాక్టర్ అచ్యుత్ మాట్లాడుతూ ప్రతి వంద మరణాల్లో పది మరణాలు ఆకస్మికంగా గుండె పోటుతో మరణిస్తున్నారని ఎవరైనా గుండె సమస్య తో మరణించినట్లయితే గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సి పి ఆర్) ద్వారా బ్రతికించవచ్చునని తెలిపారు. ఎక్కువగా ఆహార అలవాట్లు, వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం, మానిసిక ఒత్తిడి కారణంగా అధికంగా గుండె పోటు వస్తుంది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సి పి ఆర్ చేసే ముందు అయిదు పద్ధతులు పాటించాలని, సీన్ సేఫ్టీ నిర్ధారణ,బాధితుడి స్పందన,108కి కాల్ చేయడం, శ్వాస పరిశీలించడం, చెస్ట్ కంప్రెషన్ పాటించే విధానం, గుండె పోటు రాకుండా తీసుకోవలసిన ముందస్తు వ్యాయామం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ దైద వెంకటేశ్వర్లు ఎం ఎల్ హెచ్ పి లు విద్య , రచన ,శిరీష, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**మఠంపల్లి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు వినియోగించుకోవాలని తహసిల్దార్ లావూరి మంగ కోరారు.శుక్రవారం మఠంపల్లి మండలంలోని మఠంపల్లి,పెదవీడు,బిల్యా నాయక్ తండ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక పీఏసీఎస్ జవాజి రామచంద్రయ్య కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం



కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మహాలక్ష్మి అన్నారు.సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,డిసిసిబి డైరెక్టర్ కొమ్ము కరుణా సైదులు,ఏపీఎం,పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాణోతు బాబు నాయక్,ఎన్డిసిసిబి బ్యాంక్ మేనేజర్ సీఈఓ తిరుపయ్య, పాల్గొన్నారు.

# బిసి బంద్ విజయవంతం చేయాలి

## :నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

నిడమానూరు, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):బిసిలకు 42 శాతం రిజర్వేషన్లంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరసిస్తూ బీసీ సంఘాలు అన్ని పార్టీలు అక్టోబర్ 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలన్నారు.నిడమానూరు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలూ సహకరించాలని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం,బిసి సంఘం జిల్లా నాయకులు కోరారు.శనివారం నిడమనూరు మండల కేంద్రంలో బిసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని బిసి ల 42% రిజర్వేషన్ల కోసం నిర్వహించే బంద్ కు మద్దతు తెలుపుతూ,బీసీల 42 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా ముందుకు సాగాలని కోరుచున్నాము.రాష్ట్ర వ్యాప్తంగా అదేవిధంగా నిడమానూరు మండల కేంద్రంలో బిసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని బిసి ల 42% రిజర్వేషన్ల కోసం నిర్వహించే బంద్ కు మద్దతు తెలుపుతూ,బీసీల 42 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా ముందుకు సాగాలని కోరుతున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బంద్ కు మండలంలోని విద్యాసంస్థలు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు సహకరించాలని తెలిపారు.



# రైతన్నకు ఆసరాగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు .



నాగారం అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.

ఫణిగిరి రైతన్నలకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు జంగిలి ఉపేందర్ రావు ఆసరాగా నిలిచారు.ఫణిగిరి గ్రామ శివారు బంధం మైసమ్మ గుడి దగ్గర నుండి నాగారం వెళ్ళే రోడ్డు బురదమయంగా మారీ అటుగా వెళ్ళే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి సహృదయము తో స్పందించి ఆయన తన సొంత డబ్బులతో బాగు చేయడానికి ముందుకు వచ్చి ట్రాక్టర్ ల సహాయం తో మట్టిని పోయించి బాటను బాగు చేసే పని ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి మాజీ సర్పంచ్ సరస్వతి వెంకన్న నామిరెడ్డి సత్తిరెడ్డి జాన్ వెస్లీ తిగుళ్ల వెంకన్న కృష్ణమూర్తి సోమయ్య కలెట్లపల్లి రాములు సోమయ్య వెంకన్న సూరయ్య నరసింహ పులిగిల్ల మల్లయ్య వెంకన్న సత్యనారాయణ వేముల యాదగిరి వంగూరి లింగవల్లు బుక్కరాజు సోమయ్య బత్తుల రామలింగయ్య దాసరి యాదగిరి కమ్మరి యాదగిరి ఆలకుంట్ల శ్రీను కో లిశెట్టి కిషన్ రావు మామిడి కృష్ణ ఆకుల శంకరయ్య లింగంపల్లి సోమయ్య ఎర్ర యాదగిరి సోమయ్య జక్కుల వెంకన్న కేశ గల్లా రామస్వామి శిగ లోకేష్ చిలుకూరి సోమయ్య కంసాని కృపాకర్ రెడ్డి కీర్తి రెడ్డి మల్ల యాకయ్య బాల్య మల్లయ్య పడమటి సైదులు చిలుకూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీ తో నిరసన తెలిపిన సాన బండ గ్రామస్తులు

మునుగోడు, అక్టోబర్, (ప్రజా జ్యోతి )



మునుగోడు మండల కేంద్రంలో సాన బండ గ్రామానికి రోడ్డు సరిగా లేకపోవడంతో గ్రామ ప్రజలు ఎన్నిమార్లు అధికారులకు తమ గోడు చెప్పుకున్న పట్టించుకోని అధికారులను ఇకనైనా మా బాధను అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీ తీసుకొని నిరసన వ్యక్తం చేసిన సానబండ గ్రామ ప్రజలు

## తాహసీల్దార్ కార్యాలయం ముట్టడి

నార్కట్ పల్లి, అక్టోబర్ 17( ప్రజా జ్యోతి ): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ ఆర్ గవాయిపై దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ నార్కట్పల్లి మండల ఇంచార్జ్ ఎర్ర సాని గోపాల్ మాదిగ డిమాండ్ చేశారు.



ఈరోజు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, విహెచ్పిఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నార్కట్పల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల ఇన్చార్జ్ ఎర్రసాని గోపాల్ మాదిగ మాట్లాడుతూ జస్టిస్ బీహార్జస్టిస్ బీర్ గవాయిపై గవాయిపై దాడి భారత రాజ్యాంగాన్ని అవమానపరచడమేనని ఆయన అన్నారు ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని నార్కట్పల్లి మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు నక్క అశోక్, చర్చలు వేణు, చిక్కుల వెంకన్న, తొండ గణేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# మీరాబాయి వేషంలో.... పాఠాలు బోధించిన టీచర్

## టీచర్ ను చూసి అవాక్కైన విద్యార్థులు

## ఆమె వినూత్న బోధనకు పలువురి అభినందనలు







తుంగతుర్తి, అక్టోబర్ 17,(ప్రజా జ్యోతి):

విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేందుకు ఓ ఉపాధ్యాయురాలు విచిత్ర వేషధారణతో ఆకట్టుకున్నారు. వివరాల్లోకెళ్తే తుంగతుర్తి మండలం వెలుగుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కర్పూరపు నివేదిత పదవ తరగతిలో మీరాబాయి రచించిన "భక్తిపథ్" పాఠం బోధించేందుకు మీరాబాయి వేషంలో తరగతి గదికి వచ్చారు. ఒక్కసారి టీచర్ ను చూసిన విద్యార్థులు అవాక్కయ్యారు. కాసేపటికి గుర్తుపట్టి ఆశ్చర్యపోయారు. ఆమె వినూత్న బోధనకు పలువురి అభినందించారు.

# బంద్ కు అందరూ సహకరించాలి...! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్




మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకై నేడు జరిగే బంద్ కు ప్రజలందరూ సంపూర్ణ మద్దతు తెలియజేసి సహకరించాలని కోరారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు శనివారం నాటి బందుకు నియోజకవర్గంలోని వ్యాపారస్తులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కుల, కుల ఉద్యోగ సంఘాల నాయకులు,కాంగ్రెస్ కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఇన్చార్జిలు,బంద్ విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు.

# నేడు చేపట్టే బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ముస్లిం జేఏసీ



భువనగిరి,అక్టోబర్ 17

(ప్రజాజ్యోతి)బిసిలకు,42%రిజర్వేషన్ ప్రకటించాలని,అక్టోబర్ 18వ తేదీ,తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన బీసీ సంఘానికి యాదాద్రి,భువనగిరి జిల్లా ముస్లిం,జేఏసీ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ ముస్లిం లు అందరు రేపటి బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో ముస్లిం జేఏసీ నాయకులు సయ్యద్ అఫ్జల్ అహ్మద్,ఎండీ ఆబెద్ అలీ, ఎండీ ఇంతియాజ్,ఎండీ అతహర్ ఎండీ ఇస్తియాక్ ఎండి రహీం,వాహేద్,సమి సైఫ్,హబీబ్,నేహాల్ అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరిగే బిసి రాష్ట్ర బంద్ కు %ణ్మాఖీ% దళిత యువజన విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ....చింతా లక్ష్మణ్ రాష్ట్ర అధ్యక్షులు

నార్కట్ పల్లి, అక్టోబర్ 17( ప్రజా జ్యోతి ): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9 కు, ఎన్నికల నోటిఫికేషన్కు రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరసిస్తూ బీసీ సంఘాలు రేపు 18-10-2025 న తలపెట్టిన బీసీ రాష్ట్ర బంద్ కు %ణ్మాఖీ% (దళిత యువజన విద్యార్థి సమైక్య) తెలంగాణా రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుంది . బందును విజయవంతం చేయాలని కోరుతుంది.బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలో రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై, ఎన్నికల నోటిఫికేషన్పై స్టే



ఇవ్వడానికి అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. రేపటి బంధుకు మద్దతు ఇస్తున్నారు. ఇబ్బందుకు అన్ని పార్టీలు అన్ని ప్రజా సంఘాలు మద్దతు తెలియజేస్తున్నాయి. అయినా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరియు రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి దీనిపై సృష్టితను ఇవ్వకుండా సంతకం చేయకుండా. నిలుపుదల చేస్తున్నాయి ఆయన అన్నారు.

# బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా

మునుగోడు, అక్టోబర్, 17, (ప్రజా జ్యోతి)

మునుగోడు మండలం మండల కేంద్రంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన దోటి రమేష్ %ూ/ూ% లింగయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 5 లక్షల రూపాయలు ఎల్ఓసిని స్వయంగా అందజేసిన శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో డిసిసి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# దీపావళి ముందురోజు ధనత్రయోదశి

## బంగారం వెండి కొనుగోళ్లపై ఉత్తరాదిలో నమ్మిక

**న్యూఢిల్లీ,**

ధంతేరస్... దీపావళి పండుగకు ముందు త్రయోదశి నాడు వస్తుంది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు ధంతేరస్ పర్వదినం జరుపుకుంటారు. అందుకే ధంతేరస్‌ను ధనత్రయోదశి అని కూడా పిలుస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 18న శనివారం ధంతేరస్ వచ్చింది. ధంతేరస్‌తోనే దీపావళి పండుగ వేడుకలు మొదలవుతాయి. ఐదు రోజుల పాటు సాగుతాయి. అంతేకాదు.. దీపావళికి ముందు వచ్చే ఈ త్రయోదశిని ధంతేరస్.. ధన త్రయోదశి.. చోటీ దీపావళి అంటారు. ఇక ధంతేరస్‌ను ధనలక్ష్మిని ఆరాధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూజించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుందన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొనుగోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ధనత్రయోది రోజున కొంచెంకానీ బంగారం, వెండి కొనుగోలు చేస్తుంటారు ప్రజలు. ఇక వ్యాపారులు కొత్త ఒప్పందాలు చేసుకోవాలన్నా, నూతన వ్యాపార లావాదేవీలకు శ్రీకారం చుట్టాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా 'ధన్‌తేరస్' అనువైన రోజగా భావిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ధంతేరస్‌ను 'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుగా భావిస్తారు. ధన త్రయోదశి అంటే సంపద, శ్రేయస్సు పెంచే త్రయోదశి అని అర్థం. ధంతేరస్ నాడు ధన్వంతరికి, కుబేరుడితోపాటు లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. దేవదానవులు సముద్ర మధనం చేస్తున్న వేళ.. ధన్వంతరి భగవానుడి చేతిలో కలశంతో దర్శనం ఆచ్చారని అంతా నమ్ముతారు. మరి కొన్ని చోట్ల అపమృత్యు నివారణ కోసం దీపాలను వెలిగించడం సంప్రదాయం. ధనత్రయోదశినే కొన్ని ప్రాంతాల్లో 'యమ త్రయోదశి' అని కూడా పిలుస్తారు. ఈ రోజున సాయంత్రం భక్తులందరూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇంటి చుట్టూ దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. ఈ పూజలో భాగంగా గోధుమ, పెసలు, మినుములు, కందులు, బార్లీ .. మొదలైన వాటిని అమ్మవారికి సమర్పిస్తారు. అలాగే అపమృత్యు నివారణ




కోసం నూనెతో దీపం వెలిగిస్తారు. దీనినే 'యమదీపం' అని కూడా అంటారు. దంతేరస్ నాడు బంగారం, వెండి.. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తే కలిసిరావడంతోపాటు శుభప్రదం అని చెబుతారు. ఇది సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఈ రోజు ఏం కొనుగోలు చేసినా రెట్టింపవుతుందని విశ్వాసం. అందుకే ఈ పర్వదినం నాడు బంగారం, వెండితోపాటుగా ఇంట్లోకి అవసరమైన ఇతర వస్తువులను కూడా కొనుగోలు చేస్తారు. బంగారం, వెండి వస్తువులతోపాటు వెండి లక్ష్మి, గణెళిశు డి విగ్రహాలను కొనుగోలు చేయవచ్చు. చీపురును లక్ష్మీదేవి రూపంగా పరిగణిస్తారు. ఈ రోజు చీపురు కొనడంతో పేదరికం, కష్టాలు, అనారోగ్య సమస్యలతోపాటు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని ప్రతీతి. వాహనం కొనడం కూడా శ్రేయస్కరమే. అయితే పెరుగుతున్న బంగారం, వెండిలతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.

# సర్కారు బడుల బలోపేతానికి దాతల సహకారం అభినంద నీయం....!

**-. ఎంఈఓ బాలు నాయక్**

## ప్రభుత్వ పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ అందజేసిన దాతలు

**మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):**



ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయమన్నారు మండల విద్యాశాఖ అధికారి లావూరి బాలు నాయక్. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట ప్రాథమిక పాఠశాలకు పొదిలి వెంకటయ్య, రత్తమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారులు పొదిలి శ్రీనివాసరావు, విశాలాక్షి, హరిబాబు,వెంగమాంబ, నాగరాజు,అనిత దంపతులు 30 వేల రూపాయల విలువైన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను అందజేశారు. ప్లాంటును ఎంఈఓ బాలునాయక్ ప్రారంభించారు. అనంతరం దాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలు, ఉపాధ్యాయులు నాగమణి, సాజిద్, సలీమా, భాగ్యలక్ష్మి, పాఠశాల చైర్మన్ పాల్గొన్నారు.

# భగ్గుమంటున్న బంగారం ధరలు

## అందనంతగా రోజురోజుకూ పెరుగుదల

## ఏకంగా 3వేలు పెరిగిన తులం బంగారం ధర

**హైదరాబాద్**

బంగారం భగభగమండుతోంది. సామాన్యులను ఊరిస్తున్న పుత్తడి సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ.1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోంది. ధనత్రయోదశి కి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా రూ.3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ.1.35 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ.1,81,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు, ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా-అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు. అంతేకాదు, ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఆరోజు బంగారం కొనుగోళ్లు ఊపందుకుంటాయి. ఇది కూడా ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

# అఫ్గాన్, భరత్‌లతో ఏకకాలంలో యుద్ధం చేస్తాం

## మరోమారు మాటలు తూలిన పాక్ రక్షణ మంత్రి

**ఇస్లామాబాద్,**

ఆపరేషన్ సిందూర్‌లో చావుదెబ్బతిన్నా పాక్ బుద్ధి మారడం లేదు. ప్రేలాపనలు ఆగడగం లేదు. అఫ్గాన్‌తో సరిహద్దె సమస్య, భారత్‌కు అఫ్గాన్ చేరువ కావడాన్ని పాక్ జీర్ణించుకోవడం లేదు. అవసరమైతే ఈ రెండు దేశాలతో ఏకకాలంలో యుద్ధం చేస్తామని మరోమారు పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాటలు తూలారు. ఈ రకంగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనకు దిగింది. అఫ్గానిస్థాన్ మనకు దగ్గరవడం జీర్ణించుకోలేక అక్కసు వెళ్లగక్కుతోంది. సరిహద్దు వెంట భారత్ డర్టీ గేమ్స్ ఆడేందుకు అవకాశాలున్నాయని దాయాది రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ నోటికొచ్చినట్లు వ్యాఖ్యలు చేశారు. తాలిబన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు నెలకొన్న వేళ..ఖ్వాజా ఆసిఫ్ ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్‌తో కూడా సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రమైతే ఎలా? అని మంత్రికి ప్రశ్న ఎదురుకాగా...అవును.. దానిని కొట్టిపారేయలేం. ద్విముఖ యుద్ధానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉంది. అందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి. వాటి గురించి నేను చర్చించను అని చెప్పనంటూ భారత్ గురించి నోరుపారేసుకున్నారు. అలాగే తమ దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ శరణార్థులను లక్ష్యంగా చేసుకున్నారు. వారివల్ల పాక్‌కు ఎలాంటి ఉపయోగం లేకపోగా.. వారు ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారు. పాక్‌లో అక్రమంగా నివసిస్తోన్న వారిని గుర్తిస్తున్నాం. వారు వెంటనే మా దేశాన్ని వీడాలని వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాలు పలుచోట్ల పరస్పరం దాడులకు దిగిన సంగతి తెలిసిందే. దాంతో ఇరు వైపులా ప్రాణనష్టం సంభవించింది. పాక్ పై దాడులు ప్రారంభమైనపుడు అఫ్గాన్ విదేశాంగ మం త్రి దిల్లీలోనే ఉన్నారని, భారత ఆదేశాల మేరకే తమపై దాడులు జరిగాయని పాక్ ఆరోపిస్తోంది. భారత్ తరఫున అఫ్గానిస్థాన్ తమపై పరోక్షయుద్ధం చేస్తోందని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఆరోపణలు చేశారు. వీటికి భారత్ ప్రభుత్వం గట్టిగా కౌంటర్ ఇచ్చింది. పాక్ ఉగ్రవాద సంస్థలకు ఆతిథ్యమిచ్చి వారి కార్యకలాపాలను ప్రోత్సహిస్తోంది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగువారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటు. అఫ్గానిస్థాన్ తన సొంత భూభాగాలపై సార్వభౌమత్వాన్ని చెలాయించడం పాక్‌కు కోపం తెప్పిస్తోందని భారత విదేశాంగశాఖ మండిపడింది.